తన ప్రాణస్నేహితురాలి భర్తని రెండో పెళ్ళి చేసుకోవడానికి ఆమె ఎందుకు సిద్ధపడింది?

**సుందరపల్లి ఝాన్సీకిషోర్ కథ**

# మలుపు

గుమ్మంలో స్కూటరు పార్కు చేసి అటువేపు తిరిగిన దివాకర్‌కి లోపల్నించి వస్తున్న అపరిచిత వ్యక్తిని చూసి ఒక లిప్తపాటు కన్నార్పకుండా చూపులతోనే మైమరచిపోయాడు.

"ఎవరామె" లోనికి వస్తూ ఎంతో వినయంగా అడిగాడు.

"నా ఫ్రెండు రమాదేవి. ఈ వూళ్ళోనే పనిచేస్తుంది. ఏం?" అన్నట్లు కళ్ళతోనే అడిగింది వసుంధర.

అతని భావాలు, అభిరుచులు బాగా చదివిన భార్య వసుంధర అసలు అటువంటి పాడు తలంపులంటే ఆమెకు గిట్టవు. పెళ్ళయి మూడేళ్ళు గావస్తుంది. ఈ దాంపత్యకాలంలో అతని దగ్గర అనుభవం ఆ అనుభవంలో తాను చవి చూసిన చేదు సుఖాలు జీవితమంటే ఏవగింపు కలిగించాయి. జీవించాలని లేకపోయినా, ఏదో తెగింపు

మొండి ధైర్యం ఆమెను నిలబెట్టేలా చేసాయి. అందుకే వసుంధర ఒక నిర్ణయానికి రాబోతుంది. ఆ నిర్ణయమంటూ ఇంకా దృఢపరచుకోలేదు.

"ఏమిటాలోచిస్తున్నావ్. నేనొచ్చానన్న సంగతి మరచిపోయావా. ఆ విూ నాన్నకు పుత్తరం వ్రాశావా లేదా" కుర్చీలో కూలబడ్డాడు దివాకర్.

వసుంధర బదులు పలకలేదు.

"ఏయ్. నిన్నే వినబడ్డం లేదా" దివాకర్ గట్టిగా అరిచాడు. ఆమె మనసులో ఆరాటం అతనికి చెప్పాలా వద్దా అని. చెబితే రంకెలు వేస్తాడు. నానా శాపనార్థాలు పెడతాడు. బరితెగించిన దానా అని తిడతాడు. కాని



వచ్చిన అవకాశం పోగొట్టుకుంటె ఇక తన శేష జీవితం ఇలా కారి రాల పోవలసిందే. సరే ఎంతటి తుఫానునైనా ఎదుర్కొందాం అనుకుని అటు తిరిగేలోపల దివాకర్ టీపాయ్ మీద కవరు చూడనే చూశాడు.

వసుంధర గుండెలు గబగబ కొట్టుకోసాగాయి. వీరకొంగుతో ముఖానికి పట్టిన చెమటను అద్దుకుంది.

కవరుదీసి చూశాడతను. అతని ముఖం లో రంగులు మారిపోయాయి. ఆమెవైపు చూస్తూ కవర్ని నేలకేసి కొట్టాడు. 'ఈ భాగోతం చాలించమని చెప్పానుగా. పిచ్చి పిచ్చి వేషాలేయొద్దు. లింగడిలా బైట తిరిగి నన్ను ఖాతరు చేయకుండా జల్సా చేద్దామను కున్నావేమో. అదేమీ కుదరదు. నే చెప్పిన ట్టుగా చేస్తే సరే సరి. నీకంతకీ ఉద్యోగం చేయాలనుకుంటే నెల జీతమంతా తీసుకు వచ్చి నా చేతిలో పెట్టాలని చెప్పానుగా. అలా ఇష్టమయితే చెయ్ ఏమంటావ్.''

వసుంధర మౌనంగా నేలకేసి చూస్తుండి పోయింది. ఆమె మనసు పరిపరి విధాల ఆలోచిస్తుంది. అతగాడ్ని ఒప్పించలేము. బతిమిలాడినా ఉపయోగం లేదు. వట్టి మూర్ఖ జంతువు. ఇంత చదువు చదివి బూడిదలో పోసిన పన్నీరయింది తన బ్రతు కు. అసలు పెళ్ళి చేసుకోకుండా వుంటే ఎంత బావుండేది. తల్లిదండ్రుల ఆనందం కోసం తను ఊబిలో ఇరుక్కుపోయింది.

ఉన్నట్టుండి టాపిక్ మార్చాడు దివాక ర్.

''ఇంతకూ మీ నాన్న ఆ కట్నం బాపతు బాలన్సు ఎప్పుడిస్తాడంట. నిన్ను పంపించాలనుకుంటున్నాను. అతను రానవస రం లేదని ఉత్తరం వ్రాసాను. ఆయన ముసలాడు నీ కోసమన్నా వస్తాడు'' అతని మాటల్లో వ్యంగ్యం గోచరించింది.

తండ్రి తలంపు రాగానే వసుంధర విలవిల్లాడి పోయింది. ఎంతో కష్టం మీద తనను చదివించి ఉన్నదంతా ఊడ్చి కట్నకా నుకలతో పెళ్ళి చేశారు. కాని ఇంకా ఇంకా అంటే ఎక్కడ్నించి తేగలరు. దానికీ ఒక హద్దూ పద్దూ అంటూ లేకుండా పోయింది.

''ఏం గొంతు పడిపోయిందా మాట్లాడ వేం''

అతను చివాల్న లేచాడు. అలా లేచాడం టే అతనేం చేస్తాడో ఆమెకు తెలుసు. వసుంధర ఈసారెందుకో భయపడలేదు. నిబ్బరంగా నిల్చుని అతని వాలకాన్ని జాగ్రత్త గా గమనిస్తుంది.

''మా నాన్నకు ఉత్తరం వ్రాసాను. డబ్బు తీసుకుని వస్తానన్నాడు'' ఆమె అబద్ధమాడిందని దివాకర్‌కి తెలియదు.

ఆరోజు దివాకర్ ఇంటి దగ్గరలేని సమయంలో రమాదేవి వసుంధరని చూడ్డాని కొచ్చింది. అప్పటికి వసుంధర పడుకుని లేవలేదు.

''ఏమే వసూ! ఇలా అయితే లాభం లేదు. నీవింకా ఇలాగే ఆలోచిస్తూ కూర్చో. పుణ్యకాలం కాస్త కరిగిపోతాది. ఆ తరువాత ఏడుద్దువుగాని. నేనింత కష్టపడి ఇంటర్వ్యూ రప్పిస్తే వెళ్ళనంటావేమిటి. అసలు నీకు బుద్ధుందా''

''రమా! నన్ను కాస్త ఆలోచించుకోనీయ్ నీ బాధ నాకు తెల్సు'' వసుంధర బాధగా కణతలు నొక్కుకుంది.

''నా బాధ తెలిసిన దానవయితే ఇంట ర్వ్యూకి వెళ్ళవనవు. మీ ఆయనకు తెలీకుం డావే జాగ్రత్తపడతాను కదా. రేపే వెళ్ళాలి. తెలుసా.''

''అవును అతను రేపు కూడా రాడు'

అని ఆగిపోయి స్నేహితురాలి ముఖంలోకి దీనంగా చూసింది వసుంధర.

స్నేహమంటే ఏమిటో ఆమె దగ్గరే చవిచూసింది రమాదేవి. స్వార్థానికే చోటంటూ లేని వాళ్ళ స్నేహంలో విధి ప్రభావంలో ఒకరికొకరు దూరమవడం, అనుకోని పరిస్థితుల్లో మరల కలుసుకోవడం యాంత్రికంగా జరిగిపోయింది.

"చెప్పు వసూ. నీ కోసం నా ప్రాణాన్నయినా ఇస్తాను. చెప్పు. ఏం చేయదలచుకున్నావ్."

వసుంధర ముఖంలో ఒక ఆశాకిరణం తళుక్కుమంది.

"రేపటినుండి నీవు తరచూ మా ఇంటికి రావాలి. బైదిబై ఒకసారి వైజాగ్ వెళ్ళి మా బావ ఇన్స్పెక్టర్ కిరణ్‌ని కలుసుకోవాలి. చేస్తావా" ఆమె స్నేహితురాలివైపు ఆశగా చూసింది.

"ఇంతకూ విషయమేమిటి."

"అంతా నీకే తెలుస్తుంది. నన్ను బంధిఖానానుండి విముక్తురాల్ని చేసిన దానవవుతావు."

"అలాగే వసూ. మరి వస్తా" నంటూ రమాదేవి వెళ్ళిపోయింది.

వసుంధర చెప్పినట్లే రమాదేవి తరచూ ఇంటికి రావడం అదీ దివాకర్ ఉన్నప్పుడే రావడం అవసరం లేకపోయినా అతనితో కల్పించుకుని మాట్లాడటం, అతని ఎదురుగా కూర్చుని ఆశగా చూడడం అతనికి మరింత ఆహ్లాదం కలిగించేది. అలా ఆమెనే చూస్తూ కాలం గడిపేస్తే ఎంత బావుణ్ణు అనుకునేవాడు. చాలాసార్లు రమాదేవి ఆఫీసుకి వెళ్ళటమూ జరిగేది. అనతి కాలంలో వాళ్ళిద్దరి మధ్య ఆప్యాయతలు, అనురాగాలు చోటు చేసుకున్నాయి. ఎన్నోసార్లు ఆమె అభ్యంతరం పెట్టినా స్కూటరుమీద ఇంటివరకూ దిగబెట్టేవాడు. ఆ సమయంలో కావాలని సడన్ బ్రేక్ వేసినప్పుడల్లా ఆమె అతని మీదకు ఒరిగినప్పుడు తగిలే స్పర్శ అతనికెంతో వెచ్చదనాన్నిచ్చేది.



ఈల వేసుకుంటూ లోపలికి అడుగుపె ట్టిన దివాకర్ని చూడగానే విషయం అర్థమ యి వసుంధర లోలోపల కుమిలిపోయింది. అతని ప్రవర్తన రోజు రోజుకీ అసహ్యంగా తయారయింది. ఎంతసేపూ డబ్బు, విలా సాలు. అవకాశం చిక్కితే అడ్డుదోవలు అతనికి బాగా అలవాటయిపోయాయి. అతని తో మాట్లాడడానికే విరక్తి కలిగింది వసుంధ రకు. అందరూ అటువంటి భర్తలే అయితే ఇక స్త్రీ గతి నట్టేట నావలాంటిది. దీనికి పరిష్కారమే లేదా. ఈ కట్నాలు కానుకలు కేవలం బజారులో దొరికిన వస్తువులా భర్తని కొనడానికే అయితే ఇక మగవాడికి వ్యక్తిత్వమె క్కడిది. అతని మగతనానికి ఆడది ఎంత విలువ కడుతుంది. స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయమనే నినాదం కేవలం వ్రాతలు, వేదికల వరకే అయితే అటువంటి గౌరవం స్త్రీకి లభించేదెప్పుడు.

భుజంమీద చేయిపడగానే వెనక్కి తిరిగి చూసింది వసుంధర.

''ఏం నిద్రపోలేదా'' అడగడంలో కాస్త తేడా కనిపించింది.

''లేదు'' ముక్తసరిగా సమాధానమిచ్చిం ది వసుంధర.

ఆమెకు వళ్ళు గగుర్పొడిచింది. 'అందు కు' మాత్రం స్త్రీ తప్పనిసరి తలవంచాలి. కట్నాలు తేలేదని హింసించే శరీరంమీద అధికారం చెలాయిస్తూ రక్తాన్ని పీల్చిపిప్పిచేసే ఈ మగాడ్ని ఏమనాలి.

''నాకు వంట్లో బాగోలేదు.''

వసుంధర లేచి వెళ్ళిపోబోతుంటే చేయి పట్టుకున్నాడు దివాకర్.

''ప్లీజ్. వదలండి'' వసుంధర విసుక్కు ంది.

''అందుకు కాదులే మీ నాన్న నిన్ను పంపించమని ఉత్తరం వ్రాసాడు. రేపు బయలుదేరు. బహుశః డబ్బు విషయమై వుంటుంది. డబ్బు తీసుకునే రా. లేకపోతే తెలుసుగా. నాకు చాలా అవసరం వుంది.''

ఆమె మనసు ఉక్రోషంతో నిండిపోయి ంది. కాని ఏమీ చేయలేని పరిస్థితి తనకి తెలుసు. ఆడది తలచుకుంటే ఏమయినా చేయగలదు. ఆదిశక్తి పరాశక్తి శక్తి స్వరూపిణి అన్న బిరుదుల్ని నిజం చేయగలదు. అందుకే ఇంతకాలం ఓపిక పడుతూ వచ్చిందామె. ఇదీ ఒకందుకు మంచిదే అనుకుంది మనసు లో.

''వెళ్ళక తప్పదంటారా. మీరు కూడా నాతో రండి.''

వసుంధర అతని ముఖ కవళికలు గమని ంచ సాగింది.

''నాకు రావడం కుదరదు.''

అతనలా అంటాడని ఆమెకు తెలుసు. అందుకే అడిగింది.

వసుంధర తేలికపడ్డ మనసుతో పుట్టింటి కి వెళ్ళిపోయింది. జరగబోయే దేమిటో ఆమెకు తెలుసు. ఆ ఇంటితో రి సంబంధం తెగిపోయినట్లే భావించింది ఆ క్షణాన.

పుట్టింటికెళ్ళిన వసుంధర క్షణాల్ని భార ంగా గడిపింది. రోజులు దొర్లిపోతున్నాయి. రమాదేవి వుత్తరం రాసింది. ఆ వుత్తరం చదివి ఎంతో రిలీఫ్ ఫీలయిందామె. అప్పుడే రెక్కలు విప్పుకున్న పక్షిలా గాలిలో ఎగిరింది మనసు. తను చేయబోయే పని ఏ స్త్రీ కూడా తెగించి చేయలేదేమో. అందులో తను నెగ్గితే అంతకన్నా కోరుకునేదేది లేదు.

ఆమె ఊహలు ఎంతో ఎత్తులో విహరించాయి.

నెల రోజులిట్టే గడిచిపోయాయి.

హైందవ సాంప్రదాయానికి విరుద్ధంగా స్త్రీ జాతినే మేల్కొలిపేలా తన మెడలోనే అతి పవిత్రమయిన మంగళ సూత్రాన్ని తీసి, జాగ్రత్తగా దివాకర్‌కి అందేలా చేసింది వసుంధర. అలా చేస్తున్న ఆ క్షణంలో ఒక్కసారిగా ఆమె కనుకొలకుల్లో నీళ్ళు సుడులు తిరిగాయి. రెండు కన్నీటి బొట్లు రాలి దివాకర్‌కి వ్రాసిన వుత్తరం మీద పడినప్పుడు 'దివాకర్' అనే అక్షరాలు చెరిగిపోయాయి. అది చూసి ఆమె పేలవంగా నవ్వుకుంది. ఆ వుత్తరం అందుకుని అతను రాడని తెలిసికూడా ఎందుకో ఒక మూల 'వస్తాడేమో' అనే అనుమానం దొలిచివేసింది.

అనుమానం నిజమయింది.

వారం రోజులు తిరక్కముందే దివాకర్ వచ్చాడు. అల్లుడు వచ్చాడన్న సంతోషంకన్నా దిగులే ఎక్కువయి గాభరాపడ్డాడు వసుంధర తండ్రి. తండ్రికి ధైర్యం చెప్పిందామె.

దివాకర్ వచ్చీ రాగానే భార్యను పలకరించలేదు. మౌనంగా కూర్చుండిపోయాడు.

వసుంధరకేమీ అర్థం కాలేదు. రాద్ధాంతం చేసి రచ్చకీడుస్తే నలుగురిలో నవ్వులపాలు కావలసి వస్తుంది. తను చేసిన పనికి అతను ఏదో పెద్ద ప్లాను మీదే వస్తాడు కాని మామూలుగా వచ్చి వుండడు. ఇంతకు మునుపు కూడా అలా ఎన్నోసార్లు వచ్చాడు దివాకర్.

"వసూ!"

ఉలిక్కిపడింది వసుంధర.

"ఏం వసూ! నామీద కోపం కదూ. నీవు చేసిన పనికి నేనెంత సిగ్గు పడ్డానో తెలుసా. నానుండి నీకు సుఖం లేకపోయింది. నేనింత మూర్ఖుడ్నవుతానని అనుకోలేదు. నన్ను మరోసారి క్షమించమని అడిగే అర్హత కోల్పోయాను."



## చాలు

"నీకోసం...నీ ప్రేమకోసం...నీతో కలిసి జీవించడం కోసం... ఈ ప్రపంచాన్నైనా ఎదిరిస్తా నీమా!" ఎమోషనల్‌గా ప్రేయసిని గుండెలకు హత్తుకుంటూ అన్నాడు ప్రియుడు.

"ప్రపంచాన్ని వద్దులే! మా అన్నయ్యని ఎదిరించుచాలు" చెవి దగ్గర గుసగుసలాడింది ప్రేయసి.

—నమిత (నెల్లూరు)

దివాకర్ గొంతు గాద్గదమయింది.

వసుంధర కూడా ఆడజన్మ ఎత్తిందేకదా. ఆమె హృదయం వలించిపోయింది. నెమ్మది గా తలెత్తి అతని ముఖంలోకి చూసింది. గడ్డం బాగా పెరిగిపోయివుంది. జుట్టు తైల సంస్కారం లేనట్టు చిందర వందరగా వుంది. అతని కళ్ళల్లో దైన్యం కొట్ట వస్తూంది. ఎన్నో రోజులనుండి తిండీ తిప్పలు లేనివాడిలా అగుపించాడు.

''వసూ! మనింటికి వెళ్ళిపోదాం రా. ఇక ముందెప్పుడూ ఇలా ప్రవర్తించనని ప్రామిస్ చేస్తున్నాను. నిజం వసూ! నీవు లేని నా ఇల్లు బోసిపోయింది'' ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుని సుతారంగా నొక్కాడు.

ఎంతయినా తన భర్త.

అంతరాత్మ ముందుకు త్రోసింది.

భర్త అనేవాడు కల్లబొల్లి కబుర్లు నాలుగు చెప్పేసరికి ఉక్రోషంతో ఊగిపోయే స్త్రీకి నీరసించే మనసుని కూడా ఇచ్చాడు భగవం తుడు.

అంతా మరచిపోయింది వసుంధర.

''డబ్బు సర్దుబాటు కాలేదు. మీరు వెళ్ళండి. నేను వెనక వస్తాను.''

వసూ! నన్నింకా అనుమానిస్తున్నావా. నేను నీ కోసం రాలేదా. పాపిష్టి డబ్బు కోసమే వచ్చాననుకున్నావా. నీ దృష్టిలో ఇంకా నేనుదుర్మార్గుడిగానేవున్నావన్నమాట.

అతని మాటలు ఆమెకు క్రొత్తగా వినిపించాయి. అతనింతకు మునుపెన్నడూ అలా మాట్లాడి వుండలేదు. ఆశ్చర్యమనిపిం చివా భర్తలో మార్పు చూసి విస్తుపోయిందా మె. ఆమెకు అది కలో నిజమో తెలియడం లేదు. నిజంగా తన భర్త తనకనుకూలంగా మారిపోతే అంతకన్నా కావలసిందేమున్నది.

కసాయివాడి వెనకాల గొర్రెలా వెళ్ళిపో యింది దివాకర్ వెంట వసుంధర.

ఇంటికి వెళ్ళగానే పనుందంటూ బట్టల యినా విప్పకుండా బయటకు వెళ్ళిపోయా డు దివాకర్. మరల అరగంటలో తిరిగి వచ్చేశాడు.

మునుపటి ప్రవర్తని అతనిలో ఏమాత్ర ం కనిపించలేదు.

ఎంతో సరదాగా మాట్లాడుతున్నాడు. ఎక్కడికిబడితే అక్కడకు భార్యను కూడా తీసుకువెళ్తున్నాడు. రాత్రవగానే వలగని చీర, జడలో పూలతో వుండాలని హుకుం జారీ చేశాడు. పెళ్ళయిన తర్వాత అంత మధురానుభూతుల్ని చవి చూసింది అదే మొదటి ఘట్టం కామోసు వసుంధరకు.

తనలో తనే మైమరచిపోయింది.

ఈ విషయం రమకు చెప్పాలి. ఆమె జాడ తెలియడం లేదు. బహుశా స్నేహితురా లి చలవే అయింటుంది ఈయనిలా మారిపో వడానికి అనుకుని ఆమెకోసం ఎదురు చూసింది వసుంధర.

ఉదయం ఆఫీసుకి పోతున్నప్పుడు చెప్పా డు దివాకర్. సాయంకాలం సిద్దంగా ఉండ మని తనకి తెలిసిన వాళ్ళింటికలా వెళ్ళివద్దా మని.

అతను వచ్చేటప్పటికి ముస్తాబయి కూ ర్చుంది వసుంధర.

ఇద్దరూ కలిసి అతని స్నేహితుడింటికి వెళ్ళారు.

అతగాడ్ని వసుంధరకు పరిచయం చేశా డు దివాకర్.

అతడు చేయి ముందుకు చాపాడు.

"నమస్తే" అంది వసుంధర.

వసుంధర మౌనంగా కూర్చుని ఇళ్ళంతా కలయచూసింది. ఇంట్లో ఎవరూ ఉన్నట్టు అలికిడి లేదు. ఇద్దరు ముగ్గురు పనివాళ్ళు మాత్రం అటూ ఇటూ హడావిడిగా తిరుగుతున్నారు.

'వెళ్ళిపోదాం' అంది నెమ్మదిగా దివాకర్ చెవిలో.

'హుష. ఆయనేం అనుకుంటారో వెళదాంలే.'

అదేవిటి స్నేహితుడ్ని పట్టుకుని ఆయనంటాడేమిటి. వసుంధరకు అగమ్యగోచరంగా వుంది.

ఇంతలో అతను వచ్చాడు.

"సారీ మిమ్మల్ని కూర్చోబెట్టేశాను" అన్నాడు వసుంధరవైపు చూస్తూ.

వసుంధర వంటిమీద గొంగళి ప్రాకినట్టనిపించింది. అతని ఆకలి చూపులు ఆమెను ఇబ్బంది పెట్టాయి.

తిరిగి వచ్చేస్తున్నప్పుడు అన్నాడు దివాకర్. "ఆయన మా పై ఆఫీసర్. చాలా మంచివాడు. ఫేమిలీ ఊరెళ్ళిందట. ఆ విషయం నాకు తెలీక నిన్ను తీసుకువచ్చాను."

వసుంధర మాట్లాడలేదు.

ఆ రాత్రి ఇద్దరూ మౌనంగా ఉండిపోయారు.


* * *

వసుంధర తిరిగి వచ్చేసిందంటే రమాదేవి ఆశ్చర్యపోయింది. ఆమెపై విపరీతమయిన కోపం వచ్చింది. ఎందుకింత పిచ్చిపని చేసింది. అతని మాటలు నమ్మేసి నిర్ణయాలే మార్చేసుకుంది. స్త్రీ మనసు అఘాతమంటారు.

ఆ అఘాతంలోపడి కొట్టుమిట్టాడుతుంది స్త్రీ.

తన భర్త తననే ప్రేమించాలని కోరుకుంటుంది ప్రతి స్త్రీ.

ఆ ప్రేమలో తనొక్కర్తే తపించిపోవాల



## జనాభా

ఫెర్టిలిటాన్ అనే చేతిగడియారం ఆకారంలో వుండే ఒక పరికరాన్ని ఒక అమెరికన్ కంపెనీ తయారుచేసింది ఆ పరికరాన్ని చేతికి ధరిస్తే దానిలో ఆకుపచ్చ దీపం వెలిగిన సమయంలో ఆమె గర్భధారణకు తగిన స్థితిలో వున్నట్లు, ఎర్రదీపంలో వెలిగితే లేనట్లు. ప్రపంచంలోని భూభాగంలో 2.4 శాతం మాత్రమే భూభాగంగల ఇండియా ప్రపంచ జనాభాలో 14 శాతం భరించవలసి వస్తుంది. ఏటేటా ఇండియా జనాభాలో పెరుగుదల ఆస్ట్రేలియా జనాభా మొత్తం అంత.

—పురం రవీంద్రరావ్ (సుల్తానాబాద్)

ని, భర్త తనకే చెందాలని, అతని ఒడిలో శాశ్వత నిద్రకయినా ఆహ్వానించి జన్మతరిం చాలని కోరుకుంటుంది స్త్రీ.

కాని అన్ని చేదు అనుభవాల మధ్య జీవితమే ఒక సమిధిగా తయారయిన వసుంధర మాత్రం భర్త ప్రేమను కోరుకో వడంలో తప్పులేదు.

వస్తూనే మండిపడింది రమాదేవి.

"ఏమిటి నువ్ చేసిన పని. నన్ను ఫూల్ న్ చేయటానికా."

"లేదు రమా! నన్నపార్థం చేసుకోవద్దు. ప్లీజ్. దివాకర్ నిజంగా మారిపోయాడు రమా!"

ఆమె ఇంకా ఏదో అనబోయింది.

"చూడు వసూ! అతని నైజం నీకంటే నాకే ఎక్కువ తెలుసు. అతని మాయమాట లు నమ్మి నట్టేట కొట్టుకుపోకు. ఇందులో ఏదో మోసం ఉంది. నిన్ను ఊరికినే తీసుకురాలేదు."

"ఛ!ఛ! అటువంటిదేమీ లేదు" అం టూ స్నేహితురాలి మాటల్ని కొట్టివేస్తూ వసుంధర దివాకర్ వాళ్ళింటికి వచ్చిన దగ్గర నుండి జరిగిందంతా అతనెలా వుంటున్నదీ పూసగ్రుచ్చినట్లు చెప్పింది.

"ఇంతకు ముందు కూడా రెండు మూడుసార్లు ఇలాగే వచ్చేశావు. గుర్తుందా. కాని ఈ సారెందుకో నాకేదో అనుమానం పీడిస్తుంది. నిజంగా నీ బ్రతుకు బాగుపడు తుంటే అంతకంటే నాకింకేం కావాలి. వసూ! అలాకాని పక్షంలో నేనొక జర్నలిస్టుగా నా స్నేహితురాల్ని రక్షించుకుంటాను" ర మాదేవి కర్చీఫ్‌తో కళ్ళు తుడుచుకుంటూ చరచరా వెళ్ళిపోయింది. ఆమె వెళ్ళినవైపే బేలగా చూస్తుండిపోయింది వసుంధర. ఆమె మనసంతా స్నేహితురాలిపట్ల కృతజ్ఞతతో నిండిపోయింది.

గతం ఒక పీడ కలలా ఆమెకు గుర్తు రాసాగింది.

దివాకర్ పెట్టిన చిత్రహింసలు పైకి చెప్పుకోలేనివి.

రాత్రి కాగానే ఏ విధంగా వక్రీభవిస్తే ఆమె బాధపడుతుందో ముందుగానే పథకం వేసుకునేవాడు. అగ్గిపెట్టె తెమ్మనిచెప్పి ఆమె చేత సిగరెట్ వెలిగించమనేవాడు. బాగా దమ్ముపీల్చి ఆమెను దగ్గరగా కూర్చోమని చెప్పి పీల్చిన పొగను ముఖంమీద ఊదేవాడు ఊపిరి సలపక ఆమె దగ్గుతుంటే ఎర్రటి ఆ సిగరెట్‌తో వీపుమీద బుగ్గరమీద కాల్చినప్పుడు ఆమె 'అమ్మా' అని అరుస్తుం టే అతనికి ఎంతో ఆనందంగా ఉండేది. ఆమెకు చలిగాలి పడదని తెలిసి గజగజలాడిం చే చలిలో అర్ధరాత్రి నూతిదగ్గర నగ్నంగా చన్నీళ్ల స్నానం చేయించేవాడు. ఏ మాత్రం బాధ భరించలేక ఆమె వెనుకంజ వేసినా ఒళ్ళు హూనమయిపోయేది. రెక్కలు విరిచే సి ఎదురుగా నిల్చుండబెట్టి జాకెట్టు విప్పేసి అలా ఆమె వక్షద్వయాన్ని చూస్తూ ఆనంది ంచేవాడు.

ఒకరోజు వసుంధరకు ఎక్కువగా భ యాన్ని పుట్టించింది అతని హెచ్చరిక.

"ఏనాటికయినా నీ చావు నా చేతుల్లోనే' దివాకర్ ఓరగా చూస్తున్నప్పుడు అతనిలో ని రాక్షసత్వమంతా బయటపడింది.

"నేనేం చేసానని నన్నింతగా వేధిస్తున్నా

రు'' ధైర్యం చేసి అడిగింది ఒకసారి వసుంధర.

''ఏం చేశావవా. నాక్కావలసిన డబ్బు నీవు తీసుకురాకపోతే అవసరానికి ఏన్నేవిధం గా నయినా వాడుకుంటాను. చూడు నా కొలీగ్. నాకంటే జూనియర్. దర్జాగా స్కూటరు, కారు మెయింటెయిన్ చేస్తున్నాడు. నాకంటే జీతం తక్కువ. అయితేనేమి. వాళ్ళావిడ ఎప్పుడు పుట్టింటికెళ్ళినా వేలకు వేలు పంపిస్తాడు వాడి మావ. నీవూ వున్నావు వ్యభిచారానిక్కూడా పనికిరావు.''

అతని మాటలు వసుంధర వెన్ను విరిచినట్టయింది.

కుప్పలా కూలిపోయి తనలో తనే ఏడ్చేది.

అటువంటి నీచపు భర్తతో కాపురమంటే నిప్పులమీద నడకలాంటిది. స్త్రీ స: సహనాన్నంతటినీ కూడ గట్టుకుని ఓర్చుకుంది. వసుంధర గట్టిగా నిర్ణయించుకుని అతని ఛాయలకే పోకూడదనుకున్న తను చేసిన పనేమిటి.

మంత్రం వేసినట్టు వచ్చేసింది.


అంటే దివాకర్‌లో మార్పు వచ్చినందుకే కదూ. అతను అంత తొందరలో మారిపోయాడంటే తనకే ఆశ్చర్యంగానే వుంది. గతంలో తనని ఎంత క్రూరంగా హింసించాడు.

ఎప్పటికీ మరచిపోలేని ఆ కిరాతకపు కనీస గుర్తులయిన లేనట్టు అంతా గాలికి ఇట్టే ఎగిరిపోయినట్టయింది. అతనిలో ఏదో ఆకర్షణ తననింతగా బలహీనురాల్ని చేస్తుంది

అతని రూపం చెదరని ప్రతిమలా గుండెల్లో ఇమిడిపోవటమే తన అశక్తతకు కారణం.

చివరకు సూత్రాల్ని కూడా త్రిప్పికొట్టేసిందన్నా అతనికి కోపం రాలేదు. ఎంతో పదిలంగా వాటిని తిరిగి పుస్తులతాడు చేయించి మెడలో వేశాడు.

అలా వేస్తున్నప్పుడు అతను ఎంత ఆర్తిగా



చూసాడంటే వసుంధర మరెన్నడూ అతన్ని శంకించనంతగా చూశాడు.

అతని దగ్గరనుండి తను కోరే ప్రతిఫలం !

నిష్కల్మషమయిన ప్రేమ!!

తన జీవితానికదే చాలు. ఎన్ని కష్టాలెదురయినా అన్నిటిని ఇట్టే మరిచిపోగలదు.

ఉన్నట్టుండి ఆమె శరీరం ఒక్కసారిగా జలదరించింది.

దివాకర్ ఆమె చావు గురించి చేసిన హెచ్చరిక ఆమె చెవుల్లో గింగుర్లెత్తింది. అసలే ఒంటరిగా కూర్చుని ఆలోచిస్తున్న వసుంధరకు ముచ్చెమటలు పోశాయి.

అంతలోనే తమాయించుకుని 'రమ వుంటే బావుణ్ణు' అనుకుంది.

బాగా ప్రొద్దుపోయింతర్వాత వచ్చాడు దివాకర్.

స్కూటర్ శబ్దం విని తొంగి చూసిందామె.

స్నేహితుడ్ని వెంట బెట్టుకుని వచ్చాడు.

అతగాడు లోపలికి అడుగుపెడుతూ వసుంధరవైపు చూశాడు.

కిళ్ళీ వేసిన పెదాలు ఎర్రగా నవ్వాయి.

రాత్రి పది గంటల తర్వాత అతగాడు వెళ్ళిపోయాడు.

దివాకర్ మంచంమీదకు చేరుకుంటూ ఎంతో గోముగ వసుంధరను దగ్గరకు తీసుకున్నాడు.

''వసూ!''

''చెప్పండి''

''చెప్పమంటావా. అడగమంటావా'' ఆమెను మరింత గాఢంగా గుండెలకదుముకున్నాడు.

''అడగండి. ఏం కావాలి'' అతని జుట్టులో వేళ్ళు పోనిస్తూ దివాకర్ కళ్ళలోకి మత్తుగా చూసింది వసుంధర.

''ఏమడిగినా ఇస్తావా''

''ఇవ్వడానికింకేం మిగులుంది. రోజూ ఇస్తూనే వున్నానుగా.''

''అదే ఆ రోజూ ఇచ్చేదే ఒకసారి అద్దెకిస్తావా'' చిన్నగా నవ్వాడతను.

''ఏం జోక్ చేస్తున్నారా. ఇప్పటివరకూ ఎంత అద్దె ఇచ్చారు. ఇది మీ స్వంతమయినప్పుడు వేరే అద్దె నాకెందుకు.''

''నీకవసరం లేకపోవచ్చు. కాని నాకు కావాలి'' అతనికెలా మాట్లాడాలో తెలియక సతమతమయ్యాడు ఓ క్షణం.

''అంటే'' వసుందర లేచి కూర్చుంది.

అతను తటపటాయించాడు.

''అడిగేదేదో సూటిగా అడగండి. నే చేయగలిగిందయితే తప్పక చేస్తాను. చూడండి జీవితకాలం మీనుండి ఇదే రకమయిన సాంగత్యం, ప్రేమానురాగాల్ని కోరుకుంటున్నాను. నాకింకేమీ అవసరంలేదు.''

వసుంధర చెంపల వెంబడి కన్నీటి ధారలు అతని ఛాతీమీద పడ్డాయి.

దివాకర్ గట్టిగా ఊపిరి పీల్చుకుని ఇక నాన్చి లాభం లేదనుకున్నాడో యేమో ఆమెవైపు చూడకుండా అన్నాడు.

''మా ఆఫీసరుకి నువ్వొకసారి కావాలంట.''

వసుంధర తల తిరిగిపోయింది.

విదిలించుకుని లేచి అతనికి దూరంగా జరిగింది.

"ఛీ ఛీ మీరేం అడుగుతున్నారో మీకు తెలుసా. సిగ్గేయటం లేదు. మీకీ పాడుబుద్ధి ఎలా వచ్చింది."

ఆమె నిలువెల్లా కంపించిపోయింది.

అతనినుండి అటువంటి మాటలు వినవలసి వస్తుందని ఎప్పుడూ ఊహించలేదు. అతనొక మగాడేనా స్వంత భార్యని పరాయి మగాడి సరసన చేర్చడానికి ప్రయత్నం చేస్తున్నాడు. అంటే ఇంత ప్రేమ ఒలకబోసింది ఇందుకేనన్నమాట. భగవాన్! ఏమిటీ దురవస్థ. మగాడికి బానిస కమ్మనా స్త్రీని సృష్టించావు. ఈ దుర్గతి మరే ఆడకూతురికి రాకూడదు. నేనెంత గుడ్డిదాన్ని. ఇతని మాయమాటల్లోపడి నా బతుకులో నవ్వులు పండుతాయనుకున్న నేను మళ్ళా మోసపోయాను. కట్టుకున్న భార్యను తార్చడానికి పుట్టిన అధమాధముడు.

అంతవరకూ అతనిపై అల్లుకున్న రాగబంధాల్ని ఒక్కసారిగా త్రెంచుకుంది వసుంధర.

"వసూ! నేను ప్రమోషన్ లిస్టులో ఉన్నాను. ఒక్కసారి నీవు 'ఊ' అన్నావంటే నాకెంతో సహాయం చేసినదానవవుతావు. ఆ తరువాత...


అతనింకా పూర్తిచేయకముందే వసుంధర గర్జించింది.

"ఆపండి. మీ స్వలాభానికి, స్వార్థానికి ఇంత నీచానికి దిగజారిపోతారని అనుకోలేదు. ఆ తరువాత జరిగేదేమోటో నాకు తెలుసు. మీకు డబ్బు కావాలి. డబ్బుకోసం ఎంతకయినా తెగిస్తారు. నేను సై అంటే నన్ను ఎంగిలి విస్తరిలా బయటకు విసిరేస్తారు అందుకే నన్ను తీసుకువచ్చారు ఛీ.ఛీ"

"వసూ నెమ్మదిగా అడుగుతున్నానని బెట్టుచేయకు.

దివాకర్ కళ్ళలో నిప్పులు చెలరేగాయి.

ఉన్నట్టుండి అతని ధోరణే మారిపోయింది.



## దస్తూరి

"మా ఆవిడకి ఎవడో ప్రేమలేఖ రాశాడ్రా" కోపంగా చెప్పాడు చలపతి సుబ్బారావుతో.

"ఆ దస్తూరీ ఎవరిదో గుర్తు పట్టగలవా?" ఆత్రుతగా అడిగాడు సుబ్బారావ్.

"గుర్తు పట్టలేమురా!" విచారంగా చెప్పాడు.

"హమ్మయ్య! బతికిపోయాను" తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు సుబ్బారావ్.

—ఎ.రమణకుమార్ (వైజాగ్)

ఆమె ఆ గదిలోనుండి వెళ్ళిపోతుంటే రెట్టించాడు దివాకర్.

"మరీ పతివ్రతలా బెట్టు చేయకు. నిన్నెలా వంచాలో నాకు తెలుసు. నా సంగతి తెలుసుగా."

"అతని మాటలు ఆమెకు సరిగా వినిపించలేదు.

* * *

సంధ్య చీకట్లు అలుముకున్నాయి.

చీకటి గదిలో పడుకుని వెక్కి వెక్కి ఏడ్చింది వసుంధర.

గదిలో చప్పుడువిని తలెత్తి చూసింది.

ఆమెకెదురుగా నిల్చున్న వ్యక్తిని చూసి నిర్ఘాంతపోయింది.

అతను లైటు వేశాడు.

ఆ వెలుతురులో బయటనుండి తలుపులు దగ్గరగా వేసి గడియపెడ్తున్న దివాకర్ని చూసి జరగబోయేదేమిటో ఇట్టే ఊహించిందామె.

ఎంత మోసం! ఎంతకు తెగించాడు తన భర్త!!

ఆ ఆజానుబాహుని కబంధ హస్తాల్లో ఇమిడిపోయి పెనుగులాడసాగింది. అతను వసుంధరను గట్టిగా గుండెలకదుముకుంటూ ఆమె పెదవులందుకోవటానికి తీవ్ర ప్రయత్నం చేస్తుంటే అతని దగ్గరనుండి వచ్చే సారాయి కంపు ఆమెకు భరించలేని వెగటు పుట్టించింది. బలాన్నంతా కూడదీసుకుని అతగాడ్ని గోడకు ఢీకొట్టేలా విసిరి కొట్టింది వసుంధర.

అతను వెళ్ళి గోడకు అతుక్కుపోయాడు.

అదే అదను చూసుకుని వసుంధర గుమ్మం దగ్గరకు వెళ్ళేసరికి దివాకరే తలుపు తీసి లోపలకు రాబోయాడు.

"ఎక్కడికి పోతావే" అంటూ ఆమె జడ పట్టుకుని ఒక్క ఉదుటున ఆమెను లోపలికి లాగాడు.

వసుంధర కుప్పలా కూలిపోయింది.

దివాకర్ ఆమె రెక్కలు రెండింటినీ విరిచి పట్టుకున్నాడు. క్రిందపడ్డ పెద్దమనిషి లేచి ఆమె చీరను పట్టి లాగేంత సమయంలో గదిలో ఒక మెరుపు మెరిసినట్టు వెలుతురు, క్లిక్‌మన్న శబ్దం వినబడి ఇద్దరూ ఆమెను వదిలేశారు.

ఆదే వీలు చూసుకుని వసుంధర రొప్పుతూ రోజుతూ బయటకు పరుగెత్తింది.

* * *

"అన్నీ తెలిసి కూడా ఈ పెళ్ళికి ఎలా ఒప్పుకుంటున్నావ్ రమా" ఏకవచన ప్రయోగం అదే మొదటిసారేమో దివాకర్ కళ్ళలోకి సూటిగా చూసిందామె.

అంతలో గలగలా నవ్వేసింది.

"మొదటిసారిగా మిమ్మల్ని చూడగానే అనిపించింది. స్త్రీ అంటే మీకెంత గౌరవమో. పాపం ఆ స్థానాన్ని నిలబెట్టుకోలేకపోయింది మీ ఆవిడ"

అతని కళ్ళలో అహంకారం తొంగిచూసింది.

"ఇద్దరం ఉద్యోగస్తులమే. కావలసినంత హోదా. అయినా నీకేం లోటు. మీ నాన్నకు నీవే వారసురాలివి. సంపాదనంతా ఏం చేసుకోవాలి."

రమాదేవి అతని మాటలు వినిపించుకు

న్నట్టు లేదు.

"అయితే ముహూర్తాలు ఎప్పుడట."

అతనివైపు కొంటెగా చూసిందామె.

అతను చలించిపోయాడు.

"నీ ఇష్టం రమా"

"వసుంధర ఏమీ రగడ చేయదు కదా. ఆమె వల్ల ఏదయినా ప్రాబ్లెమ్ వస్తేనో."

అతని ముఖ కవళికలు గమనిస్తూ అందామె.

"నో ప్రాబ్లెమ్. వర్రీ అవసరంలేదు. ఆ ఏర్పాట్లన్నీ నేను చూసుకుంటాను. తప్పించుకు పారిపోయింది. కాని ఆ వేళే దాన్ని మట్టిలో కలిపేద్దును."

అతను పిడికిలి గట్టిగా బిగించాడు.

దివాకర్ రెండో పెళ్ళి చేసుకుంటున్నాడట. ఆఫీసంతా అదే పనిగా చెప్పుకున్నారు.

బాగా పరిచితులికి తానే డైవర్సును ఇచ్చేసినట్టు, వసుంధరే కావాలని వెళ్ళిపోయినట్టుగా కల్పించి చెప్పాడతను.

కట్నం వలకు వేలు గుమ్మరిస్తుంటే ఎవరికి చేదు.

అనుకోని ఆ అదృష్టానికి తంతే బూరెల గంపలో పడినంతగా ఉక్కిరి బిక్కిరైపోయాడు. కావలసినంత డబ్బు, ప్రపంచంలోని సుఖాలన్నీ తనవేనన్నట్టు గాలిలో తేలిపోయాడు.

ఆ ఉన్మాదంలో వసుంధర లీలగానయినా కన్పించకపోవడం అతని అవివేకానికి నిదర్శనం.

వసుంధర ఏమయిందో కూడా అతను పట్టించుకోలేదు.

తండ్రి కూడా దివాకర్‌కి వత్తాసు పలికాడు.

పోనీలెండి. ఇష్టంలేని కాపురం వాడు మాత్రం ఏం చేస్తాడు అన్నాడు. డబ్బుమీద తీపిలేనట్టు. తండ్రి ప్రోత్సాహంతో మరింత ధైర్యం వచ్చి రమాదేవి తండ్రితో మాట్లాడి బలవంతంగా దగ్గర ముహూర్తాలు పెట్టించేసాడు దివాకర్.



## గెడ్డంఖర్చు

గడ్డం విస్తీర్ణం సుమారుగా చదరపు అడుగులో మూడింట ఒక వంతు వుంటుంది. రోజూ షేవ్ చేయడంద్వారా ప్రతివారు 65 మి.గ్రా బరువు వెంట్రుకల్ని తొలగిస్తారు. సగటున మగవాడి జీవితంలో 3వేల 350 గంటలు గడ్డం గీసుకోవడానికి ఖర్చు అవుతుంది. గడ్డంలో వుండే వెంట్రుకలు అదే పరిమాణంలో వుండే రాగి తీగలంత గట్టిదనం కలిగి వుంటాయి. గడ్డంలో దాదాపు 15వేల 5వందల వెంట్రుకలుంటాయి. మగవారి గడ్డం సామాన్యంగా రోజుకు అంగుళంలో 15/1000వ వంతు అంటే ఏడాదికి ఐదున్నర అంగుళాలు పెరుగుతుంది.

—పురం రవీంద్రరావ్ (సుల్తానాబాద్)

పెళ్ళి మరో నాలుగు రోజులుంది.

అంతకుముందే అక్కడ వుండడం ఇష్టం లేక మరో చోటికి ట్రాన్స్‌ఫర్ కావాలంటూ అప్లికేషను పెట్టాడు.

అతని ఆలోచనంతా ఒక్కటే.

ఎంత తొందరలో పెళ్ళి జరిగిపోతే అంత బావుంటుందని.

చేతినిండా పుష్కలంగా డబ్బు.

క్రొత్త క్రొత్త రుచులు. అనుభవాలు.

జీవితంలో పొందలేనవన్నీ పొందవచ్చు.

పెళ్ళిరోజు రానే వచ్చింది.

దివాకర్ మనసు ఉరకలు పరుగులు తీసింది. రమాదేవి తన స్వంతం కాబోతుంది. లక్షలకు లక్షలు వచ్చి ఒడిలో పడబోతున్నాయి. అతను చెప్పిందే వేదవాక్కు రమకు. ఇక తనకేం ఢోకా లేదు. కనీసం స్నేహితురాలి భరితని కూడా ఆలోచించలేదామె.

అతని మస్తిష్కంలో ఎన్నో ఆలోచనలు.

పెళ్ళి తంతు సుమారుగా దగ్గరపడింది.

పెళ్ళికూతురు కనిపించడంలేదట!

అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

ఎవరికి తోచిన విధంగా వాళ్ళు గుసగుసలు పోయారు.

ఏం జరిగిందో తెలియని వాళ్ళు నోళ్ళు వెళ్ళబెట్టి చూస్తుండిపోయారు.

కొద్ది క్షణాల వ్యవధిలో పోలీస్‌వ్యాన్ రావడం అందులోనుండి ఇన్స్‌పెక్టర్ కిరణ్ మరో ఇన్స్‌పెక్టర్‌తో కలిసి దిగి పెళ్ళి పందిర్లోకి అడుగుపెట్టడం జరిగింది.

ఆ వెనకనే వస్తున్న రమాదేవి, వసుంధరలను చూసిన దివాకర్ నిర్ఘాంతపోయాడు.

"యు ఆర్ అండర్ అరెస్ట్" అన్నాడు కిరణ్.

"ఇది అన్యాయం. నేనేం చేశానని."

దివాకర్ మొహం పాలిపోయింది.

"ఎందుకో తెలుసుకోవాలనుందా. నే చెబుతాను" అంటూ రమాదేవి ముందుకు వచ్చింది.

దివాకర్ విసురుగా తల విదిలించాడు.

"మిస్టర్ దివాకర్! నిన్నెందుకు అరెస్టు చేస్తున్నారో తెలుసుకోవాలని వుంది కదూ. విను. ఒకటి వరకట్న పిశాచిగా మారి భార్యను చిత్రవధలు పెట్టి వేధించినందుకు, రెండవది భార్యను వ్యభిచారానికి ప్రోత్సహించి బలవంతం చేసినందుకు, ఇక మూడవది చట్టరీత్యా విడాకులు తీసుకోకుండా రెండవ పెళ్ళికి సిద్ధపడినందుకు మిమ్మల్ని అరెస్టు చేయక తప్పడం లేదు. దానిక్కావలిసన ఆధారాలు నేను సంపాదించగలిగాను. ఈ ఒక్క సాక్ష్యాధారం చాలు. చూడండి" అంటూ ఒక ఫోటోను అతని ముఖంమీదకు విసిరికొట్టిందామె.

అది చూసిన దివాకర్ ముఖం వివర్ణమయిపోయింది.

స్నేహితురాలిద్దరూ ఎంత నాటకమాడారు.

పగ, ద్వేషం అతన్ని వెక్కిరించినట్టనిపించింది.

"ఐ పిటీయు మిష్టర్ దివాకర్! నీలాం

టి వాళ్ళు సంఘానికి చీడపురుగులు. మా అమ్మాయి రమ నీతో సన్నిహితంగా ఉంటుందని అది అలుసుగా తీసుకుని ఆమె జీవితాన్ని కూడా కూలదోసి కార్చిచ్చు రేపాలని ప్రయత్నం చేశావు. డబ్బు వ్యామోహంతో నాకే టోపీ వేయాలని చూశావు.

రమాదేవి తండ్రి మేజర్ రంగనాథం అలా అనగానే అతనికి జుట్టు పీక్కున్నంత పనయింది.

"సారీ దివాకర్! నీతో స్నేహం నటించి నిన్ను నేను ప్రేమిస్తున్నానను కోవడం నీ చపలత్వానికి నిదర్శనం. మా ఇద్దరి స్నేహం నిష్కళంకమయినది. వసుంధర కోసం నేనేమయినా చేయాలనుకున్నాను. చేసాను. మరింకెన్నడూ ఆమె ఛాయలకు రాకు."

ఆమె స్నేహితురాలివైపు బాధగా చూసింది.

దివాకర్ని పోలీసులు జీపు ఎక్కించుకుపోయారు.

అతను వెళ్ళిపోయేటప్పుడు కనీసం వసుంధరవైపు చూడనే చూడలేదు.

వసుంధర రమాదేవిని కౌగిలించుకుని భోరున ఏడ్చింది.

"చూడు వసూ! నీ భవిష్యత్‌కి ఒక బంగారు బాట వెతుక్కో. బతికిన నాలుగు రోజులూ హాయిగా బతకాలి" అంటూ ఒక కవరు ఆమె చేతిలో పెట్టింది.

అది వసుంధర అపాయిమెంటు ఆర్డరు!

ఆమె కళ్ళ వెంబడి నీరు ధారాపాతంగా కురిసింది.

ఆమె జీవితంలో మరో మలుపు!

*

